పల్లవి :ఓ పిల్లా శుభానల్ల వచ్చావే ఎండల్లో వెన్నెల్లా

నీ వల్లా హల్లా గుల్లా -అయ్యింది మనస్సు ఇవ్వాళ

నా ఖాకీ చొక్కాని -రంగుల్లో ముంచావే

నా లంగా ఓనికి -చీరల్లే సిగ్గంధించావే||పల్లవి||

చరణం :నీ కళ్ళలో మాయున్నది -ఆ చూపులో మందున్నది

ఖైదీల అంతు చూసే నన్నే -ఖైదీల కూర్చో పెట్టేశావే

నీ నవ్వులో మహిమున్నది -గిలిగింతలే పెడుతుందది

మౌనాన్నే వాటేసే నాతోనే -ఏదేదో మాటాడిస్తున్నదే

ఏ ఈత రానోడ్ని గోదాట్లో తోశావే -మళ్ళీ మబ్బుల్లో తేల్చావే||పల్లవి||

చరణం :మామూలుగా మొండోడిని -ఏ మూలనో మంచోడిని

హయ్యయ్యో ఇపుడీ రెండు కాక -చంటోడినైపోయా నిను చూసాక

నేనెప్పుడూ నా దానిని -నాలా ఇలా నన్నుండని

మార్చావా వచ్చేస్తా నీ దాకా -నన్నైనా నేను ఆపలేక

నే కాల్చే తూటాలు -పూవుల్లా పుట్టాయే

నీ మెళ్ళో దండేయమన్నాయే || పల్లవి ||



Contributed By: prabhudas musalikuppa

www.telugulyrics.org